- బర్డ్‌ఫ్లూ కొవిడ్ కంటే 100 రెట్లు ప్రాణాంతకం!
- ఓటరు కార్డు లేకున్నా ఓటేయొచ్చు: ఈసీ
- ఒపీనియన్ పోల్‌లో ట్రంప్‌కే ఆధిక్యం
- అగ్ని ప్రైమ్ క్షిపణి పరీక్ష విజయవంతం
- శానిటైజర్లతో మెదడు కణాలకు ముప్పు

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




బంగారం@ **70,470**

హైదరాబాద్‌లో ఆల్‌టైమ్ హైకి బంగారం ధరలు

ఒక్కరోజే 600 పెరిగిన తులం విలువ

› 12


శుక్రవారం FRIDAY 5.4.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 301 ‖ వెల (Price) రూ.6.50 | ఏకాదశి


శుక్రవారం, సూర్యోదయం: 6-07, సూర్యాస్తమయం: 6-30. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం కృష్ణ పక్షం తిథి: ఏకాదశి పగలు 1-28 వరకు. నక్షత్రం: ధనిష్ఠ సాయంత్రం 6-06 వరకు. వర్జ్యం: రాత్రి 12-35 నుంచి రాత్రి 2-01 వరకు. రాహు కాలం: ఉదయం 10-46 నుంచి పగలు 12-18 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-36 నుంచి ఉదయం 9-25 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-43 నుంచి పగలు 1-32 వరకు. అమృతకాలం: ఉదయం 8-36 నుంచి ఉదయం 10-04 వరకు.


PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## • నీళ్లు చెప్తున్న నిజం..



*ఏప్రిల్ 4, గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో మేడిగడ్డ లక్ష్మీ బరాజ్ వద్ద తీసిన ఫొటో ఇది.*

ఈ సమయంలో కూడా లక్ష్మీ బరాజ్ వద్ద ప్రాణహిత నుంచి 1470 క్యూసెక్కుల ప్రవాహం ఉన్నది. కొన్ని ఇసుక బస్తాలు అడ్డు వేసో, చిన్న మట్టికట్టవేసో ఈ నీళ్లను పంప్ హౌజ్ వద్దకు తరలించవచ్చు. కరువు కోరల్లో చిక్కుకొని తాగునీటి కోసం, సాగునీటి కోసం విలవిలలాడుతున్న తెలంగాణ ప్రజానీకానికి అందించవచ్చు. ఇది ఇరిగేషన్ అధికారులు అనధికారికంగా చెప్తున్న నిజం.

**ప్రభుత్వం ఎందుకు చేయడం లేదన్నది రైతులు వేస్తున్న ప్రశ్న**

## • అర్ధరాత్రి ప్రాణాలతో చెలగాటం



అస్తవ్యస్త కరెంటుతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. సిద్దిపేట జిల్లా తొగుట మండలం వెంకట్రావుపేటకు చెందిన రైతులు కత్తుల రాములు, కత్తుల లింగం, మిరుదొడ్డి రాజశేఖర్ పొలాల వద్ద గల ట్రాన్స్‌ఫార్మర్ తరుచూ సతాయిస్తున్నది. దీంతో ఎనకటి కాలంలో ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లినట్టు రాత్రిళ్లు పొలం కాడికి రైతులు వెళ్తున్నారు. తరుచూ జంపర్, ఫ్యూజ్ వైర్ ఎగిరిపోతుండటంతో మోటర్లు నడవక పొలాలు ఎండిపోతున్నాయని రైతులు తెలిపారు. తప్పేది లేక సెల్‌ఫోన్ వెలుగులో అర్ధరాత్రి సైతం ప్రాణాలకు తెగించి ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతు చేసుకుంటున్నారు. ఏమన్నా ప్రమాదం జరిగితే తమకు దిక్కు ఎవరని వారి కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నారు. 'కేసీఆర్ సార్ సీఎంగా ఉండగా ఎవుసం మంచిగ నడిచింది. కరెంట్ కష్టాలు ఉండేటివి కావు. గిప్పుడు గీ కాంగ్రెస్ ప్రభుత్వం అచ్చినంక కరెంటు తోటి చానా ఇబ్బందులు పడుతున్నం. రాత్రిపూట బావుల వద్దకు వెళ్లి కరెంటును పెట్టుకునే దుస్థితి వచ్చింది. మాటిమాటికి ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్ వైరు ఎగిరిపోతున్నది. దీంతో మాకు తిప్పలవుతున్నది' అని సిద్దిపేట జిల్లా, వెంకట్రావుపేటకు చెందిన రైతు కత్తుల రమేశ్ అన్నారు. 'కాంగ్రెస్ పాలనలో రైతులకు ఫాయిదా లేదు. కరెంట్ సక్కగా రాకపోవడంతో మోటర్లు కాలిపోతున్నయి. కరెంట్‌తోని తిప్పలవుతా ఉంది. గీ కాంగ్రెస్ సర్కారు రైతులను పట్టించుకోవాలి' అని మరో రైతు సుతారి రాములు పేర్కొన్నారు.

# రేవు తప్పిన పారకం

## సాగునీటి నిర్వహణలో సర్కారు తికమక

### సుందిళ్ల నీళ్లు నదిలోకి విడుదల

- ఒట్టిపోయిన నదిలో వదిలితే ఏం లాభమని రైతులు లబోదిబో
- పొట్టకొచ్చిన పంటల పరిస్థితి ఏమిటని ఓ మంత్రి దగ్గర గగ్గోలు
- మంత్రి ఫోన్ కాల్‌తో వెంటనే గేట్లుమూసి విడుదల నిలిపివేత
- రైతుకున్న సోయి సర్కారుకు లేకపాయేనంటూ తీవ్ర విమర్శలు

*మార్చి 28న సుందిళ్ల బరాజ్‌లో 1.75 టీఎంసీల నీటి నిల్వ ఉండేది. ప్రభుత్వం నాలుగు గేట్లు ఎత్తి దిగువకు నీరు వదిలింది.*

అసలే మాడు పగిలే ఎండలు. పైగా ఒట్టిపోయిన గోదావరి. వదిలిన నీళ్ల సగం ఇసుకలోకి పోతే, మరో సగం ఆవిరైపోయాయి. ఇంత దారుణం ఏమిటని మంథని నియోజకవర్గ రైతులు ఓ ప్రజాప్రతినిధి దగ్గర వాపోయారు. వెంటనే ఆయన సదరు ఇంజినీర్లకు ఫోన్ చేయడంతో ఆగమేఘాలపై గేట్లు మూసివేశారు. అప్పటికే 4 గంటల పాటు నీటి విడుదలతో 0.75 టీఎంసీలు ఎటూ కాకుండా పోయాయి.

*ఒకవైపు రాష్ట్రం తాగు, సాగునీటి సంక్షోభంలో చిక్కుకున్నది. కరువు కష్టాలను తప్పించుకొనేందుకు ప్రాణహిత నీటిని ఎత్తిపోయాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి.*

ఈ పరిస్థితిలో ప్రభుత్వం సుందిళ్ల గేట్లు ఎందుకు ఎత్తినట్టు? ఎందుకు మూసివేసినట్టు? గోదావరి బేసిన్‌లోనే కాదు.. కృష్ణా బేసిన్‌లోనూ ఇదే దుస్థితి. ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వలను ఎలా వినియోగించాలో తెలియక కాంగ్రెస్ సర్కారు తికమకపడుతున్నది. రైతులనూ ఆగమాగం చేస్తున్నది. ఉన్న నీటి నిల్వలను సోయి లేకుండా వృథా చేసింది. లక్షల మంది రైతులను అరిగోస పెడుతున్నది.



రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ఎండిన పొలంలో మేస్తున్న ఎద్దు

హైదరాబాద్, ఏప్రిల్ 3 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో సాగునీటి నిర్వహణ ఎంత అస్తవ్యస్తంగా తయారైంది? అన్న ప్రశ్నకు సుందిళ్ల పరిణామమే పెద్ద ఉదాహరణ. అసలు బరాజ్‌లోని నీటిని ఎందుకు ఖాళీ చేయాలనుకున్నారనేది ఎవరికీ అంతుబట్టడం లేదు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్‌ఏ) ఆదేశానుసారమే బరాజ్‌ను ఖాళీ చేశారని ఒక వాదన వినిపిస్తున్నప్పటికీ అసలు అథారిటీ ఇంజినీర్లు ఎప్పుడు చెప్పారు? అనేది ఒక ప్రశ్న. మేడిగడ్డ ఘటనపై కమిటీ ఏర్పాటైన తర్వాత గత నెల 6న తొలిసారిగా కమిటీ చైర్మన్, సభ్యులు తెలంగాణకు వచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బరాజ్‌లను పరిశీలించి, వెళ్లారు. ఒకవేళ అప్పుడే బరాజ్‌లను ఖాళీ చేయాలని ఆదేశించి ఉంటే, నిన్నటిదాకా ఎందుకు నీటిని వదల్లేదనేది ఇంకో ప్రశ్న. రెండో దఫాగా కమిటీ గత నెల 19-21 తేదీల్లో హైదరాబాద్‌కు వచ్చి జలసౌధలో విచారణ చేపట్టింది. కానీ ఆ సందర్భంగా బరాజ్‌లను ఖాళీ చేయాలని ఆదేశాలు ఇచ్చినట్టు లేదు. అలాంటి ఆదేశాలు వచ్చినట్టు ఇంజినీర్లు కూడా చెప్పలేదు. సరే! కమిటీ ఆదేశించింది అనుకున్నా.. వారం పాటు గేట్లు ఎత్తకుండా, 28వ తేదీనే ఎందుకు › 2వ పేజీలో



# రైతన్న కోసం!

## నేడు కరీంనగర్‌కు కేసీఆర్

- మొగ్దుంపూర్‌లో రైతులతో ముఖాముఖి
- బోయినపల్లిలో ఎండిన పంటల పరిశీలన

కరీంనగర్, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): అధికారంలో ఉన్నప్పుడు రైతులకు అండగా నిలిచి వ్యవసాయాన్ని పండుగలా మార్చిన బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్.. అధికారంలో లేకున్నా వారికి వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. కాంగ్రెస్ వంద రోజుల పాలనలో రైతులు సాగునీటి కోసం రోడ్డెక్కే పరిస్థితి వచ్చింది. ప్రాజెక్టుల్లో నీళ్లున్నా యాసంగి పంటలకు అందించలేదు. దీంతో పంటలు ఎక్కడికక్కడ ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ నేపథ్యంలో రాజకీయాలు పక్కనబెట్టి › 2వ పేజీలో

# సగం జొన్నలే కొంటం

## దిగుబడిలో సగం కొనుగోలుకు సర్కారు నిర్ణయం

- రాష్ట్రంలో 1.83 లక్షల టన్నుల ఉత్పత్తి వస్తుందని అంచనా
- 91,865 వేల టన్నుల కొనుగోలుకే ప్రభుత్వ ఆదేశాలు
- మిగతా పంట నష్టానికే అమ్ముకోవాలా?.. రైతుల ఆందోళన



హైదరాబాద్, ఏప్రిల్ 4(నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో జొన్న పంట దిగుబడిలో సగమే కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మార్క్‌ఫెడ్‌ను నోడల్ ఏజెన్సీగా నిర్ణయిస్తూ జొన్న కొనుగోలుపై గురువారం వ్యవసాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి రూ.327 కోట్ల బ్యాంకు గ్యారెంటీ ఇచ్చింది. ఈ మేరకు 46 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని మార్క్‌ఫెడ్ నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ సీజన్‌లో 2.07 లక్షల › 5వ పేజీలో



### పవర్‌ఫుల్ లేజర్

హైదరాబాద్ కేంద్రంగా అభివృద్ధి చేసిన టీఐఎఫ్ఆర్

› 5

### రూ.41 లక్షల ఎక్స్‌గ్రేషియా

ఎస్‌బీ ఆర్గానిక్స్ పేలుడు బాధిత కుటుంబాలకు యాజమాన్యం పరిహారం

మృతుల కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం

› 3


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates


| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 51 | 139 | 233 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 161 | 266 |

Conditions Apply.

Issued in the interest of consumers


# నేతన్నపై ఎందుకీ కక్ష?

## ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఆదుకోరా?



- మళ్లీ పదేండ్ల క్రితం నాటి సంక్షోభం
- నేతన్నలకు బతుకమ్మ ఆర్డర్లు ఇవ్వండి
- 270 కోట్ల బకాయిలు విడుదల చేయండి
- సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ

*హైదరాబాద్, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): నేతన్నల సంక్షోభాన్ని రాజకీయ కోణంలో కాకుండా పేద, బడుగు, బలహీనవర్గాల కోణంలో ఆలోచించి వెంటనే పరిష్కరించాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చేనేత రంగంలో పదేండ్ల క్రితం నాటి దుర్భర పరిస్థితులు మళ్లీ తలెత్తాయని ఆందోళన వ్యక్తంచేశారు. పలువురు నేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. బతుకమ్మ చీరలకు ఆర్డర్లు ఇవ్వాలని, రూ.270 కోట్ల బకాయిలు విడుదల చేయాలని కోరారు. ఈ మేరకు ఆయన సీఎం రేవంత్‌రెడ్డికి గురువారం బహిరంగ లేఖ రాశారు.*

కేటీఆర్ రాసిన లేఖ పూర్తిపాఠం ఎడిటోరియల్ పేజీలో..



# జాతీయ పార్టీలకు అభ్యర్థులు కరువు

- రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీకి వింతైన పరిస్థితి
- బరిలో దింపేందుకు నేతలు లేక సతమతం
- బీఆర్‌ఎస్ నుంచి నేతలను గుంజుకొని టికెట్లు
- ఏకంగా సిట్టింగ్ ఎమ్మెల్యేకే టికెటిచ్చిన కాంగ్రెస్
- 10 చోట్ల బీఆర్‌ఎస్‌కు, మాజీ నేతల మధ్యే పోటీ

› 2

# క్యాన్సర్‌కు దివ్యౌషధం

## సీఏఆర్ టీ-సెల్ థెరపీ

- ఐఐటీ బాంబే, టాటా ఇన్‌స్టిట్యూట్ అభివృద్ధి
- ముంబైలో ప్రారంభించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- విదేశాలతో పోల్చితే పదోవంతు ఖర్చుతోనే చికిత్స



ముంబై, ఏప్రిల్ 4: ప్రాణాంతక క్యాన్సర్ బాధితులకు అందించే చికిత్సలో కీలక ముందడుగు పడింది. మన దేశంలో మొట్టమొదటిసారిగా అభివృద్ధి చేసిన చిమెరిక్ యాంటిజెన్ రిసెప్టార్(సీఏఆర్) టీ-సెల్ థెరపీని గురువారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించారు. క్యాన్సర్‌తో పోరాడుతున్న బాధితుల ప్రాణాలను రక్షించడంలో ఈ చికిత్స ఇక మీదట చాలా కీలకం కానున్నది. ఐఐటీ బాంబే, టాటా మెమోరియల్ సెంటర్ కలిసి అభివృద్ధి చేసిన ఈ సీఏఆర్ టీ-సెల్ థెరపీకి 'నెక్స్‌కార్19' అని పేరు పెట్టారు. వివిధ రకాల క్యాన్సర్ల చికిత్సలో ఈ జన్యు ఆధారిత థెరపీ సమర్థంగా పని చేస్తున్నది. ఐఐటీ బాంబేలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ... వైద్యశాస్త్రంలో సీఏఆర్ టీ-సెల్ థెరపీ అద్భుతమైన పురోగతి అని పేర్కొన్నారు. 'మేక్ ఇన్ ఇండియా'కు ఇది ఒక ఉదాహరణ అని, భారతీయ శాస్త్రవేత్తలు, వైద్యుల సామర్థ్యాన్ని ఇది చాటుతున్నదని అన్నారు.

**పదోవంతు ఖర్చుతోనే చికిత్స**

సీఏఆర్ టీ-సెల్ థెరపీ చాలా ఖర్చుతో కూడుకున్నది కావడం వల్ల ఇంత కాలం మన దేశంలోని మెజారిటీ క్యాన్సర్ రోగులు దీనిని పొందలేకపోయారని టాటా మెమోరియల్ సెంటర్ డైరెక్టర్ సుదీప్ గుప్తా తెలిపారు. 'నెక్స్‌కార్19' ద్వారా విదేశాల్లో అయ్యే ఖర్చులో › 7వ పేజీలో

# ఏనుగు దాడిలో మరో రైతు మృతి

- ఏనుగు సంచరిస్తున్న ప్రాంతాల్లో 144 సెక్షన్
- అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలి
- అటవీశాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశం

› 10



# ట్రిపుల్ ఆర్‌పై నీలినీడలు!

- అలైన్‌మెంట్ సవరణకు రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి
- రాయగిరి ప్రాంత రైతుల వ్యతిరేకతే కారణం
- కేంద్రం తలొగ్గితే మరింత వ్యతిరేకత ఖాయం
- దక్షిణ భాగం పనులపైనా ప్రతికూల ప్రభావం
- తేనెతుట్టెను కదిపినట్టేనంటున్న అధికారులు

› 6